UNIVERSAL LIBRARY
OU_204520
UNIVERSAL LIBRARY

T51 G
R16Y

OSMANIA UNIVERSITY LIBRARY

[illegible]

[illegible] 1947 [illegible]

OUP—730—28-4-81—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81·6 Accession No. T 4438

Author R16Y

Title

This book should be returned on or before the date last marked below

Text Book

శ్రీ

# అప్పగింత.

తొలిఋతువుతీర్థమాడి-సం
ధ్యలకు నలరి-
ముడుకుగాలిని-వలపువిం
దులను బంచి-
మధుపములను మరుల్కొల్పి
మధువుమరపు
నీమధురవిద్య మల్లెల
కెవ్వరిడిరో !
మధుపముల కెవ్వరో పర
మరసముఁజవి
యిఁచి-పంచుట దిద్దవే
యించినారో !
ఆ మధురమూర్తి కీకృతి
నప్పగింతు

భాస్కరాచార్య రామచంద్రస్వామి.



# ఉపోద్ఘాతము.

సుందరతకు-స్థానము జగమంతయును. కాని : అచేతన మందలి సుందరతకుఁ-జేతనమందలి సుందరతకు భేదములేక పోలేదు. అచేతనమందలి సుందరతను-అచేతనమనుభవించుచున్నదో లేదో చెప్ప లేము, చేతవమందలి-అచేతవమంగలి సుందరతను-చేతనము మాత్ర మనుభవించుచున్నది. మానవేతరచేతన మందలి-యనుభూతికి-మానవ-అనుభూతికి-సామాన్యముగ అనుభవములో భేదము లేకపోయినను వివేకమనునది మానవునకొక విశిష్టతను కల్గించుచున్నది. సర్వచేతనము లందును-ఈ సుందరతననుభవించునది మనస్సు. ఈ మనస్సు-వాసనాత్మకము. ఎన్నడు మనస్సు కల్గినదో-ఆనాఁడే వాసనలు-మనస్సు నాశ్రయించుకొన్నవి. వాసనలుద్దీప్తములైనపుడు-మనస్సు సౌందర్యానుభూతికి స్థానమైనది. ఈ మనస్సునందలి-సౌందర్యము-ఆత్మసాత్ అగుటకు-మనస్సు-స్థిరము-ఏకనిష్ఠముఁగావలయును. ఈ సాధనమందె-జ్ఞాతృజ్ఞేయములుగ-ఉపాసకుఁడుపాస్యముగ ప్రేమి ప్రేయములుగనైపోవును. వీని రీతులు భిన్నములుగఁదోచినను-వీని చర మావస్థ ఒక్కఁటే. ఈ చరమావస్థనున్న ప్రబుద్ధాత్మ-సదసదాత్మక-మగు ఏకాంతపువస్తువులోని-ఏకించిచ్ఛక్తిని-నిరాదరింపఁజాలరు. ఇట్టి వీరు-మహాత్మునందలి సుందరతను-అణువునందు దర్శించి - అణువికి - సుందర-శక్తిని-మహాత్సౌందర్యశక్తిగ-ఆరాధింతురు. ఈ యాత్రిక కృతికర్త-ఈ గణములోఁజేరినవాఁడు.

ఇఁక నీకృతి-స్వతంత్రమైనది. తన-యనుభూతికందిన-యున్మత్త రానందశక్తితోఁదాఁబాడుకొన్న గీతములే యీ యాత్రికుడు. మిత్రులు

కొందటీకృతికి మూలవస్తువు ఉమరుఖయ్యాముకావచ్చునను-నభి
ప్రాయముఁగల్గియున్నారు. ఈ యభిప్రాయమునకీకృతియందుఁ
దావులేదు.

పారసీకకవులలో నమరుఁడగు-ఉమరుని మధుపాత్రమునకు-ఈతని యశిపాత్రమునకు-ఆతని మృత్యుభీతికి-ఈతని మృత్యునిర్భీతికి-భేదముకలదు. ఈతని యశిపాత్రము-పంచసత్త్వ-పరిపూత-సచ్చిదానంద-పరిపూర్ణము. దీనికి భిన్నమాతని మధుపాత్రము. ఆతఁడిహము తర్వాత నేమున్నదని ప్రశ్నించును. ఈతఁడిహమునందలి-నిత్యసత్యశివలననే-పరమునందలి-బ్రహ్మానందమున్నదనును. ఆతఁడు మధువాహిక యగు సాఖిని సంబోధించును. ఈతఁడిహపరములకు సాధనామాతృకయగు-ఈ తనువును-యోషిత్తుగా సంబోధించును. దేహము దేహిని-వేరువరచునతఁడు-దేహికి-దేహము-నిత్యనిలయమగుటచే-దేహి-దేహము లని యోగముచే భోగమోక్షములను-ఏకమొనర్చునితఁడు. ఈ యుపోద్ఘాతము మరుఖయ్యాముని విమర్శింప వ్రాయునది కాదు. విజ్ఞులుమరుఖయ్యాముకృతిని-మాత్రికకృతిని పరామర్శింతురుగాక.

ఈ కృతిలో స్ఫురించు ధ్వనివిశేషములచే-సనుత్తరానంద స్వరూపము విజ్ఞులకు గోచరింపకపోదు. అంతర్యాగపటువు లీ సత్యమును గ్రహింపగలరు.

ఇందలి గీతములఁగొన్నింటిని 1941లో చిన్ని పుస్తకముగ ముద్రించినారు-బళ్ళారి సాహిత్య సమితివారు. అపుడు శ్రీమాన్-రాళ్ళపల్లె అనంతకృష్ణశర్మగారు దీనికిఁ "దొలినోముఁ" ప్రసాదించినారు వారి సహృదయతకు మా సాహిత్యకుటీరమెంతయుఁ గృతజ్ఞము. శ్రీ జోళదరాశి, కే, దొడ్డనగౌడుగారు ప్రథమ ముద్రణమును కన్నడ భాష

ననువదించినారు. శ్రీ డి. వి. కృష్ణయ్యగారు, B. Com. (Hons.) బెజవాడ-వీరించలి ౨౦ గీతములకు ౨౦౦ పుటల వ్యాఖ్యానమును "భావసుధ" అను పేర వ్రాసినారు. ఇదియుఁగాకాంగ్లేయమునకుఁ బరివర్తింపఁజేసినారు (ఇవి త్వరలో ముద్రితముకాఁగలవు) ఈ యాత్రికునందు వీరందఱికిఁగల గాఢమగు-నాదరమునకు మా సాహిత్య కుటీరమెంతయు హర్షించుచు ధన్యవాదములనర్పించుచున్నది. ఈ పుస్తకమును ముద్రించినవారు శ్రీ జి. శ్రీనివాసన్‌గారు-ఓరియంట్ పవర్ ప్రెస్, బెంగళూరు కంటోన్మెంటు. వీరు కాగదములు దొరకని యీ కటు దినములలోఁ దమపనివలె దీని ముద్రించియిచ్చినారు. వీరికి శ్రీశ్వరి శుభములనొసఁగుగాక.

ఇఁక-ఇందలి-చిత్రముల వ్రాసినవారు సోదరాంధ్రులు శ్రీ ఎస్. ఆర్. స్వామి, లలిత కలాశాల, మల్లేశ్వరము, బెంగుళూరు సిటీ. వీరికి మే మాశించునది-సోదరాంధ్రులు వీరి నాదరింతురుగాక-అని.

సాహిత్య కుటీరము,
జలదుర్గము,
ప్యాపలి పోస్టు,
కర్నూలు జిల్లా.
తా॥ 4—8—1947

చిదానంద,

(విద్యార్థి.)

# యాత్రికుడు.

ప్రథమ ముద్రణము :—౧౯౪౨ ఫిబ్రవరి.

౨౫౦ ప్రతులు, ౩౩ పద్యములు

ముద్రితము :—కృష్ణా ప్రింటింగ్ ప్రెస్, బళ్ళారి

ప్రచురితము :—సాహిత్య సమితి, బళ్ళారి

ద్వితీయ ముద్రణము :—౧౯౪౮ ఫిబ్రవరి.

౨౦౦౦ ప్రతులు, ౯౧ పద్యములు

ముద్రితము :—ఓరియంట్ పవర్ ప్రెస్. వెంగళూరు దండు

ప్రచురితము :—సాహిత్య కుటీరము, జలదుర్గము

సర్వస్వామ్యములు:

భాస్కరాచార్య రామచంద్ర స్వామిగారివి

శ్రీః

# తొలి నోము.

శ్రీ రాళ్ళపల్లె, అనంత కృష్ణ శర్మగారు.

పుట్టలివి పట్టి వనితాఁకఁ
బోతి గాని
ఫణమణీరశ్మి యొకఁడుక
న్నాపఁ బొడిచె
వెలికి రాఁబోక పము వెలుఁ
గులకె తనిసి
ఎన్నియేవున్నవో లోన
నెవరికెరుక !

నానబాలైన జిమిలియై
నను రవంత
లేదు నాచేత నెట్లు చె
ల్లింతు నోము !
కాని యంజలికన్న మే
లైన నోము
లేవి ? కేలుండగా వాని
కేమి కొదవ !

శ్రీః

# యాత్రికుఁడు.

చుక్కలు వ్రాలె : వెన్నెలల
జోయఁగముం గృశియించె : యాత్రికుల్
పెక్కురు పైనమై రొకరి
వెంబడి నొక్కరు : నాల్గురోజు లిం
దెక్కువ నిల్వఁ గాదని వి
ధించు ప్రపాధి కృతుండు నాఁగఁ గెం
పెక్కిన వేఁడి చేతుల స్పృ
శింపుచు నెక్కొనియుండు ప్రాగ్గిరిన్.

అనుభవమ్ముల దిద్దుకో
నదిగో తరుణి !
ప్రాణి వర్గము జీవ యా
త్రకెగరేఁపు.
రాజహర్మ్య సుధా గోపు
రముల వ్రాలి
నిత్యయాత్రికుఁడగు పద్మి
నీవిభుండు.

అస్తమయ ముదయమ్మున
కవతరణిక.
భూతభవ్యము లివిభావిఁ
బుష్టిసేయుఁ.
ప్రతిదినోదయముల నను
భవముఁ జూపి
యాత్ర సాగించు నీనిత్య
యాత్రికుండు.

ప్రాచిఁ బుట్టిన మన పూర్వ
భాగ్యమేమొ !
తొలుత మన పూరి గుడిసెలఁ
దొంగి చూచి
పడమఁటిండ్లను వ్రాలు నీ
ప్రభుఁడు పడఁతి !
యుగయుగమ్ములు గాదిన
మ్ముదయములను.

తాఁటియాకుల యీపురా
తనఁపు శాల
రాజవరుని మొదల్ పరి
వ్రాట్టుదాఁక
నెందతో చొచ్చి మరలినా
రెయ్యెడకునో !
అందఱకు ధర్మశాల యీ
యార్య గృహము

యాత్రికుఁడు.

ఎందఱో యాత్రికులు వచ్చి
యిచట విడిసి
యిచటి మహిమమ్ము నిదమిత్థ
మెరుఁగఁగాక
ప్రాణముల నొడ్డి పందెమ్ముఁ
బడయరైరి
ఎటుల వచ్చిరో అటులనే
యేఁగిరెటకో !

కోటల రచించి : కోశాలఁ
గొప్పపరచి ;
అరులను జయించి ; విజయచి
హ్నములఁ బాఁతి
మృత్యు దేవీ ప్రశాన్త సం
శ్లేష వ్రాలి
రెందఱో నామ రూపమ్ము
లెరుఁగగాక.

### యాత్రికుఁడు.

సృష్టి మొదలుగ నెందఱో
సిద్ధమునులు
బ్రతుకు తర్వాతఁ బఱతెంచు
పరముఁ గనఁగ
వల్లె వేయఁగఁ గాని శ
బ్దఖనిఁ ద్రవ్వి
వట్టిచేతులనెచటికో
పయనమైరి.

తార్కికుఁ డతివాది
తనవాదె వాదించు
జ్ఞానవాది కర్మ
జగముఁ గనఁడు
కవియుఁ బిచ్చి వాఁడుఁ
గాముక జనుఁడును
గగనకు సుమగణనఁ
గడిఁది మగలు ।

యాత్రికుడు.



తాటియాకుల.

యాత్రికుఁడు.

తీర్థముల నెన్నిఁటినో మెట్టి
తిరిగినాము
తిరిగియు మనోరథమ్ముల
త్రెంపుఁ గనము.
పంచుకొందము లెమ్ముప్ర
భాతమయ్యె
ననుపదేశమ తోఁచు న
భ్యాసములను.

త్రిప్పివైచినపుటఁ జూచి
దిద్దుకొనుము
ముందుపుట నున్న విషయమ్ము
నందు కొనఁగఁ,
దోఁచినటు వ్రాయుటయె కాని
దొసఁగులెంచి
దిద్దుటొకనాఁడు నెరుఁగ ద
దృష్ట మబల।

యాత్రికుఁడు.

ఎడతెరపి లేక యొకరి వెం
బడిన యొకరు
వచ్చుచుంబోవు చున్నారు
పాన్థ శాల.
వచ్చి పోయెడు వారి ప్ర
వర్తనముల
ధర్మ సూత్రమ్ములుఁగదిద్దుఁ
దరుణి ధరణి.

ఎన్ని యుగములుగానొ చ
ర్చింపుచున్న
మతముల నొకండు విశ్వస
మ్మతముఁ గనదు
ఎప్పటటులన సాఁగి పో
యెడు జగమ్ము.
నమ్మక మొకండె విశ్వ మ
తమ్ము నొందె.

యాత్రికుఁడు.

శిక్షితుఁడు కాని యుపదేష్ట
శిక్ష సేయు
నవకతవకలయుపదేశ
మట్లు తరుణి !
జనుల నమ్మకమొక్కఁట
ననఁగరాదు
జనమునకు భీతివడిత్రా
సపడు జనుఁడు !

సుఖమునకు దుఃఖభీతివ
చ్చుదినమందు
బ్రతుకు మీఁదినిరాశల
వలన భీతి
తత్త్వమెరుఁగఁగ భయమెటుఁ
దప్పదతివ ।
తృప్తిఁగనుదమునేఁటియ
తృప్తియందె

### యాత్రికుఁడు.

అగపడఁగఁగాని పంచభూ
తగణ పిండ
మణుసముత్థానమునకు ఖీ
జాభమయ్యె.
నణువునుండి మహీయస్త్వ
మందినాము
ధూళిలోఁబుట్టితిమి ధూళిఁ
దేలఁగలము.

దంపతుల బంధ మొకనాఁటి
తగులు కాదు
తరతరాల్ముడివడిన బం
ధము పడంతి।
పొచ్చెమెరుఁగక-తాఁకుత
ప్పులను గనక
మరల మరల జనింతు మి
ర్వురము సతము.

యాత్రికుడు.

చిత్తములు రెండు నొకఁడుగఁ
జేర్చవలయుఁ
దనువుఁ దనువును గలిపిన
దంపతులయి
పంచుకొనవలెఁగుహనా ప్ర
పంచమందు
దుఃఖనీరధి సౌఖ్యబిం
దువుఁ బడంతి!

ఎన్నఁడీ యాత్రకు మొదలో!
ఎపుడు తుదియొ!
బ్రతుకు నాల్గు దినమ్ముల
పాంథశాల.
రసమిగిరి పోవశక్తినీ
రసతనొందుఁ
బాత్రమున్నంతనింపుము
ప్రాతమధువు.

ఉపనిషత్తులు మధువిద్య
నుద్ధరించె
మతనిదానుల కెల్ల స
మ్మతము మధువు
మధురసోపాస్తి జగమును
మరతు మబల !
అంటదాత్మ వినాశ భ
యమ్ము దీన.

సోమరసము సృజించుఁ ద్రి
యామ నొకఁడు
మధుర వరచునహాస్సున
మఱియొకండు
శూన్యపథమునఁ జరియించు
సోమయాజు
లిరువురును మూలమీ జగ
త్సృష్టికబల !

భువన హేతువభావము
బుద్ధునందు
అణువనిదానకముకా
ణాదమతము
సాంఖ్యమొసఁగును వస్తువా
స్తవికబోధ
నిన్ని బోధలు నశ్వర
మ్మెరుఁగు కొఱకె.

సత్యము నసత్యమునకు న
శ్వరమె కిటుకు
రక్షము–నశ్వరమునకా-యొ
కండె కిటుకు
తొత్తు దారయును భేదమ్ము
తొలఁగినప్పు
డా యొకండె జగమ్మున
కాద్యమతివ !

యాత్రికుఁడు.

మట్టిలోఁబుట్టి పెరిగెనీ
మట్టియందె
మట్టిలోననె జీర్ణమై
మరలఁబొట్టుఁ
బగిలిపోయిన జీర్ణకుం
భముల కతివ !
వసుధ జనయిత్రి-పునరుద్భ
వమ్ము నొసఁగు.

జన్మముల నంటుకొనివఁ
సౌఖ్యతృష్ణ
లలవలచుకొనియుండె న
భ్యాసములను
మధువుఁగ్రోలిజగద్యాత్ర
మధురవరచి
తేనె మాగాణిసేత మీ
తెలుఁగుసీమ.

యాత్రికుఁడు.

స్వర్ణపాత్రమునందు పం
చా మృతములు
నివిగో ! దూర్వాంకురమ్మలి
య్యవియె పూలు
నోయి పూజారి ! పూజింప
వోయి తల్లిఁ
గృషికొలంది ఫలమ్మను
పెరుఁగు మోయి !

గోపురఁపు బొమ్మలను గను
గొనుచునుంటి
వేలనోయి ! శివార్చనా
వేళయయ్యె
గంటవాయించి కదలుము
గర్భగుడిని
లింగరూపికి-నాత్మఁ జె
ల్లించుకొనుము.

యాత్రికుఁడు.

గోపురద్వారములఁదీయు
గుట్టుతెలిసి
వెలుపఁటనెయుంటివేలోయి
విక్క మొగమ !
నీయదీ దేవగృహములె
మ్మోయి యనుజ !
ద్వారములఁదీసి-ఆత్మసం
పదలఁగనుము.

మదిర ! మదిరంచు-వాచరి
చెదవు నీవు
గర్భగుడిఁజొచ్చికై కొనె
గామికాఁడు
గుండెచాలక గుడిఁజొర
కుంటివంతె
పోయి తమితీరఁగొనుము త్రా
వుమురమదిర.

విందువలదు-కపూరంపు
విడెము వలదు
వలదు కనకాభిషేకసం
భావనలును.
అందఅనుభవమునకు నా
నందమొకఁడె
పంచిపెట్టుము-త్రావుము
ప్రాత మధువు.

మతమునకుకాదు-మానవ
మహిమకొఱకు
భాషకై కాదు-దేశసౌ
భాగ్యమునకు
ధర్మదేవతకొఱకు యో
ద్ధవయియుంటి
వీశ్వరునకోయి నీయింత
లేసి పనులు!

యాత్రికుడు.

జ్యోతినెగఁద్రోయు మోయీవి
శుద్ధహృదయ !
స్నేహమున్నంతవరకె నీ
చేతలెల్ల
ఆరిపోవకమునుపె నీ
వరయు టెల్ల
ఆత్మజ్యోతిరగుల్చు స్నే
హమయుఁడీవు.

లోకమంతయువంచనా
లబ్ధమనుచుఁ
దా నకృత్రిముఁడనిపల్కు
దంభవాది !
ప్రకృతివంచన-లందున్న
ప్రాణరుచుల
హృదయజీవరహస్యమ్ము
నెరుఁగఁడితఁడు.

పాలుపొంగెడునటుపొంగు
ప్రాయమప్పు
డీహిమర్త్యపుచలియొకిం
తేనిలేదు
నలువదేండ్లు జగమ్ముతోఁ
జెలిమిఁగంటి
మారలేదునావలెనె హే
మంత మతివ !

అశ్రువులదాఁగియున్న సౌ
ఖ్యాభిరుచుల
కాకసముదాఁక నుప్పొంగు
నార్ద్రహృదయ
మాత్మవంచకమగునె–అ
వ్యయముకాని
వ్యసనములకునలయునెటు
లరతిఁగోరి ?

క్షుత్పిపాసలమరచి నీ
సోగకనుల
ముద్దు-వాల్చూపులఁదలంపు
దిద్దుకొనుచు
హృదయకందరములనెత్తు
రెల్లయొడిచి
చిత్తరులవ్రాసుకొంటి నా
చిత్తభిత్తి!

ఏను-నీవు రహస్యమం
దెపుడు కలతు
మపుడె-అదియే మొ-ఆటంక
మన్ని పనులు!
ద్వారముల మూసి లోని దీ
ప మెగఁద్రోసి
యెల్లజగమునుమరచి క్రీ
డింతమబల!

యాత్రికుఁడు.

యాత్రలందెల్ల–నిదిదొడ్డ
యాత్ర తరుణి !
ఇదియె భీమునికొలను–అ
య్యదియె అరుగ
నలరు శ్రీశైలరాజ్ఞీవి
హారభూమి
సచ్చిదానందకులవధూ
సత్యగృహము !

బిక్క మొగమునఁదీఁపులు
ద్వేగవెట్టఁ
గ్రిందుమీఁదులఁజూచి లె
క్కింతువేల ?
వెదవిఁబెదవిఁగదించి నీ
ప్రియముకొలఁది
నమృతమానుచుమరచిపో
మ్మఖిలజగము.

యాత్రికుఁడు.



కన్ను గ్రిగొట్టి.

యాత్రికుఁడు.

నన్నుదిట్టుటకెతఁడు సం
కటమునొందు
నతఁడు నా సంకటమ్ముల
నధికపరచు
నన్ను దిట్టుట కెతఁడు సం
తసమునొందు
నతనియానందమునకుల
క్ష్యమను నేను.

ఉద్ధరించితివళిపాత్ర
మోపడంతి !
మరచెదవు సుమ్ము జగముని
మ్మధువుఁగ్రోలి.
మరచుసలవాటునకుఁజొక్క
మరఁగితేని
నిన్ను-నీవు మరచెదవు
నిశ్చయముగ.

తీఁపి-సుమముల । మొగ్గలఁ
డిక్త్రరసము ॥
నతనిసృష్టికతంబె వ్యా
ఖ్యాతయయ్యె
రేఁపి నరుని గుణమునిర్ధ
రించు ఘనుఁడు ।
ప్రతిఫలాఒపేక్షికాని వ్యా
పారి అతఁడు ॥

పర-మతత్వములోని యై
శ్వర్యమరయఁ'
బరమ-తత్త్వములోని సం
పదల నెరుఁగు.
ద్వేషము-నసూయ-నెడఁజేసి
తెలుసుకొన్న
వేదముల-శాస్త్రముల-లేదు
విషయమొకఁడు

యాత్రికుఁడు.

ఆత్మఁదట్టుచు లేపు నీ
యమరకావ్య
ప్రమదమధువాని-విశ్వదం
పతులు-విశ్వ
దంపతులగుదురు నిజము
ధర్మ్యమిదియె
ధర్మ సంహితలను మూల
తత్త్వమిదియె!

భిక్షకునిబోలె-దోసిలిఁ
బిగియవట్టి
ప్రార్థనమొనర్చినావెన్నొ
వత్సరములు
నాఁడెటులొ-అట్లె నేఁడును
న్నది పడంతి!
వట్టిదోసిఁటవచ్చితి
వట్టెచనెదు.

నిరతరతిలేక–తాదాత్మ్య
నిష్ఠరాదు
నిరతరతికి-జగత్స్మృతి
మరువవలయు
మరపు-నందలియనుభూతి
మరుఁగువడిన
ఆయఖండానుభవమె-యీ
యశిపదంతి !

కామమంటిని ప్రేమ మె
క్కఁడనులేదు
కాని–ప్రేమమ్మునఁబ్రశాంత
మైనరుచులుఁ
గామమందు–నశాంత దు
ష్కలుషరుచులు
నిత్యమొక్కఁడు ఒక్కండ
నిత్యమతివ !

## యాత్రికుఁడు.

ఆఁటవెలఁది ముద్దు
తేఁటగీతాలతో
నాత్మవాణి–నా గృ
హాంగణమున
గొదమవయసుమిసిమి
కొసరసుమించిన
కొమ్మనీడఁబాడు
కొండుఁగాక.

మనసుఁగలపిన ప్రియముళఁ
కలనలంచి
ఎపుడునారాటపడుచుఁ గృ
శించు టేల ?
వచ్చుఫలమునుభుజియింప
వంతుగట్టి
వెదవిఁబెదవిఁగదించియుఁ
బెడమొగములె ?

## యాత్రికుఁడు.

ఒక్కనాఁడొకమండలం
బొకటఁజేరి
యళిఁ బెదవిఁజేర్చిచర్చించె
నళిగుణమ్ము !
నొక్కఁడెరుఁగడు కాని త
ద్యోగసుప్తి
ననుభవింపఁగనందఱు
నాసఁగొనిరి

పంచుకొన్నార-మైశ్వర్య
మెంచుకొంటి
మేకలక్ష్యమునందుల
యుంచిపోవ
నాత్మసంపత్తులందాత్మ
నాత్మ-వ్రేల్చి
జీవనజ్యోతిఁగను తె స్ప
ప్తి మొదలతివ ?

కినుక నెన్నియొసార్లు తె
గించుకొన్న
బంధములవంతకవె ముడి
వడఁగఁదరుణి !
చెంపఁజెంపఁగదించి–చేఁ
జేయిఁజేర్చి
ఒక్కఁడైతిమిపొమ్మెన్ని
యోదినాలు !

నీకు నాకును ముడివడ్డ
నేస్త మతివ !
అది యొకానొక జంజాట
మదుకుబొంత
లెమ్మ ! మధువామదమువియో
గమ్ముఁగవవి
యోగమిశ్రదనొకంటౌద
మోర్పుకొల్లఁది.

ఎచ్చటాత్మలయించు న
య్యేదనదరుణి!
విశ్వప్రేరకమగుదేవ
విశ్వమలరు
నచటి యమరత్వముఁజవింప
నిచటి-కౌశ
సుధలఁగ్రోలఁగవలయుఁజే
ర్చుమళి-మోవి.

రెండు మనసులుఁ-దనువులు
రెండుఁజేర్చి
వలచి-వలపించుకొనుముగ్ధ
భావములను
మధురగీతాలఁబాడుద
మన్నఁబడఁతి!
గళముఁజేర్చవు-లయముల
క్ష్యమునవిదవు.



గోపురద్వారముల

అక్షరపుమాలఁదుది మొద
లక్షరముల
వామదక్షిణములఁగొల్పి
ప్రక్కనొక్క
సున్న నిడ-నంద-కనఁబడు
సున్న-నేను
అదియె సృష్టికి మొదలు న
య్యదియె తుదియు.

తల్లికడుపునఁబుట్టి-ఏ
తఁడు మృతించు
నతఁడు మరలఁడు-కాని-ఆ
యాత్మ-పడఁతి!
ఫలమునెత్తిన వసుధ-ఆ
ఫలమునెట్లు
మరల బీజమ్మొనర్చు-న
మ్మాడ్కి-యగును.

## యాత్రికుఁడు.

కన్నకడుపునుదలకొల్పిఁ
గాల్చుపుడమి
నేను కలయంతదనుకన
న్నియుఁబడంతి !
నేన–సుఖదుఃఖములకుని
దాన మతివ ?
ఇన్నియాత్రలు నేను నే
నె రుఁగు కొఱకె.

సమయ–మసమయ మీమధు
చ్ఛాందసులకు
వలదు. నిరతరతివలయుఁ
బాత్రమెత్తి
ఆయఖండ చిరస్ఫుర
దనుభవమ్ము
నోర్పుకొలఁదినిసాధించు
మువిద సతము.

యాత్రికుఁడు.

గగనము మొదల్ జగమ్ముదా
కఁగల సర్వ
మందు–నీమధువిద్యవి
మర్శరూప
ఎఱుఁగు మిదమిత్థమని–ఉద్ధ
రింపు మవల
ఈ మధువు-నిది–నినునిన్నె
యెఱుఁగనీదు.

ప్రక్కఁబ్రక్కన నీడకై
వడిఁబడంతి !
డాఁగురింతలనాఁడుచు
జాగుసేయ
రసమిగిరిపోవఁగలదు పా
త్రముఁజవించి
ఆడు–మానంద తాండవ
మాడు మతివ !

కన్ను గ్రిగొట్టి ; కాంక్షలఁ
గలయరేఁపి ;
జగము మరపించి ; అస్వతం
త్రుగనొనర్చి,
తొలఁగుపయ్యటఁజక్కఁ ది
ద్దుకొనుచెటకు
లాఁగుకొనిబోయెదవుడాఁగు
లాఁటనన్ను.

తలఁపులెగరేఁపి-ఇంద్రియ
మ్ములఁగలంచి
పరవశోన్మాదసామ్రాజ్య
పతినొనర్చి
మధుర మధుపాత్రమునుజూపి
మరుఁగువడకు
మబల ! మనకీ ముసుఁగుగ్రుద్దు
లాఁటలేల ?

యోగనిద్రనొకండౌద
మువిద ! అనిన
దలఁపుఁదలఁపునఁదనువును
దనువునందు
విలయపరచవు లక్ష్యమ్ము
తొలఁగిపోవఁ
జావుఁబుట్టువు-లివిరెండు
సమసిపోవు.

భోగ్యమానంద-మది తను
వొసఁగఁబొసఁగుఁ
దనువునకు బునాదియగు-నీ
తనువు తరుణీ !
తనువునఁడనువు-నాత్మనా
త్మఁగదియించు
యోగమే భోగమోక్షైక
యోగమతివ !

### యాత్రికుఁడు.

ఒకరికొక్కరు సాహాయ్య
మొందుచతివ
యాత్రలందెన్నొ తీర్థాల
నాఁడినాము
నామరూపములందు భి
న్నతయెకాని
అనుభవమ్మున-భేదమా
వంతలేదు.

ఆదివిషతుల్య–మనుభవ
మ్మగుకొలంది
నాత్మబుద్ధిప్రసాదజ
మైనయమృత
మీ మధురమధువిద్య చే
లీ ? భజింత్రు
సత్వసంపత్సమృద్ధులౌ
సమయపరులు.

యాత్రికుఁడు.

ఈవు-నే నను టెవరు క
ల్పించినా రో
మనకని వెదికితిని చూడ్కి-
చనెడుదాఁక.
అగపడఁగలేదుకాని, ఈ
యాత్మనుండి
యే-యనిరెవరొాపడఁతి ఏ
నే నటంచు.

వలదువలదన్నదాననే
వలపుచాల
మూఢ విశ్వాసమిదియొక
మొండిపట్టు
అనుదురెదిరినమ్మకమును
గనకఁదరుణి !
నమ్మకములేని యాత్మము
న్నడుగునిడదు.

### యాత్రికుఁడు.

హృదయకందరములనెత్తు
రెల్లకరఁచి
బాష్పములఁజేసి-అశ్రులఁ
బఱతువేల
రమ్మ! అశిపాత్రమాని-నీ
రసముఁద్రోసి
ఆచిదానంద మందైక్య
మౌదమబల!

మూఁడుపాదములుప్పర
మునసెసంగుఁ
బాదమొక్కఁడెసంగుని
వ్వసుధఁదరుణి!
పాదముల నాల్గు రసవాది
పదిలపరచి
పాదరసమునజీవుని
ప్రభుతఁజూపు.

యోగ్యతలఁగానకుపదేశ
మొందుజనము
సత్యమునకునపార్థమ్ము
సాఁగదీతు
రిదిరహస్య మెఱిఁగి యుద్ధ
రింపలేక
ఈ మధురమధువిద్యనిం
దింతురతివ !

ఏడ్చుపాపనిపోరు మా
న్పించుకొఱకు
దాఁపటిప్రియమ్ములమనస్సుఁ
దవులఁజేసి
చేతికడినోటిలోఁగూరు
నాతియట్లు
లక్ష్యముమరల్తువేదొ నీ
లక్ష్యమతివ !

యాత్రికుఁడు.

చేరఁబఱతెంచు-నిమ్నగఁ
జేతులెత్తి
యెదురుకొనుసింధువట్లు నీ
యెడఁదఁబఱఁగు
నార్ద్రభావములెదురుకొ
న్నవి ననుఁజెలి!
ఈవు-నేనొక్కఁడగుటకిం
కేమివలయు.

శిల్పితనదుసంతృప్తి-సృ
జించుకొన్న
పేదబొమ్మపదాల-స్వ
స్పృహాలుపండు
నంచు-హృదయముఁగోసి-అ
ర్పించుకొన్న
ప్రాణమునువోవు-జనములు
బరిహసింత్రు.

యాత్రికుఁడు.

మానమును దొంగలింపనె
వ్వానికగును
మనసుమరలించెడు కటాక్ష
మునకుగాక
ఉభయులమునొక్కఁడగుతలం
పొదవకున్న
నయనములఁజేర్చనేలనా
నయనములను ?

మనసు లోలోనఁ బ్రేమమ్ము
మరుఁగువరచ
నయనములు డాఁపఁజాలక
బయలువెట్టు
మససుకూర్పనిప్రియముఁగ
న్గొనఁగఁజాల
దతివ ! రూపవిముగ్ధము
లైనఁగనులు !

అక్కఱకును జెరంగొడ్డి
నప్పుడతివ !
అక్కఱకెచోటు-లేదు ధ
యమ్మునకును
ప్రకృతివంచన-లందున్న
ప్రాణరుచుల
కక్కఱలెమూలములు మధు
రార్ద్రిములును.

ఈజగమ్మునేశిల్పి సృ
ష్టింపఁదలఁచి
ఎన్నిపడియచ్చులనువిని
ర్మించుకొనెనొ
కానిచోఁగుక్క-కుందేలు
గజము-దోమ
దోమ-నరువెల్వరించఁడెం
దులకుపడఁతి !

క్షేత్రబీజాలవేర్వేర
సృజనఁజేసి
క్షేత్రబీజాలనొక్కఁట
సృజననేయుఁ !
చిత్ర-మాశిల్పిశిల్పవి
శిష్టరీతి !
శిల్పకౌశలమతనికే
చెల్లుఁబడఁతి !

పడఁతి ! మతములే లేనిసౌ
భాగ్యసీమ
వాసమొనరింపఁదలపోసి
పయనమైతి.
నాయెదఁద జనియించిన
నాతలఁపులె
తలకొకమతమ్మునెత్తుచు
దలఁగుచుండె !

### యాత్రికుఁడు.

బ్రతుకు నీఁటిబుగ్గ-
పగిలిపోవకపోదు
పగిలె-నేని-నాద్య
భావమొందు.

నాద్యభావ మంద-
నంతవిశ్వ-మనంత
విశ్వమంద-నంత
విభుఁడుపడఁతి !

అభిదాకృతిర్భిదాకృతి
రచిదాకృతి రపిచిదాకృతిర్మాతః
అనహంతా త్వమహంతా
భ్రమయసి కామాక్షి శాశ్వతీవిశ్వమ్.

(మూకః)

ఓమ్ తత్సత్.